
అమ్మ వెళ్ళిపోయింది

ప్రేమించిన మగవాడినే వివాహమాడే అవకాశం, అదృష్టం ప్రతి స్త్రీకి లభిస్తే ఈ ప్రపంచం స్వర్గమై ఉండేది. మనుషులు దేవతలు అయి ఉండేవారు. అలాంటిది చాలా అరుదుగా మాత్రమే సంభవిస్తుంది. మనసిచ్చిన మగవాడిని పొందలేక పోయినా ప్రాణావసర సమయాలలో అతడిని మాత్రమే నమ్ముతుంది స్త్రీ.

వచ్చి ఎక్కడికి వెళ్లుతున్నారో ఏమో! కొందరి ముఖాల్లో ఆనందం వెల్లివిరుస్తూంటే మరికొందరి ముఖాల్లో విచార రేఖలు స్పష్టంగా కనపడుతున్నాయి. ట్రైను రావడానికి పదీ, పదిహేను నిమిషాలకంటే ఎక్కువ సమయం లేదు. ఎర్రరంగీలు తొడుక్కున్న కూలీలు ప్లాటుఫారం మీద వరసగా కూర్చుని రైలు రాక కొరకు నిరీక్షిస్తున్నారు. ప్రయత్నపూర్వకంగా ప్లాటుఫారం మీద ఉన్న వాళ్ళందర్నీ పరిశీలిస్తున్న నా చూపులు అకస్మాత్తుగా నిలిచిపోయాయి. కారణం! "ఆమె" ను చూడడంతో ఎందుకో హృదయం తనలో తాను నవ్వుకుంది. ఇలాగే ఆనాడు విమల కళ్లలో ఇలాటి కాంతినే చూచాను. పెళ్లి పందిరిలో ఒంటరిగా కూర్చుని ఏదో ఆలోచిస్తున్న నా దగ్గిరికి విమల రావడం నేను గమనించే స్థితిలో లేను. ఎదురుగా వచ్చి "ఏం రఘూ! అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావు! అంత రాచకార్యమేమిటో ఈ టింగురంగా అంటూ తిరిగే రఘుమహారాజుగారికి?" అంటూ కిలకిల నవ్వడం మొదలెట్టింది.

ఉలికిపడి కళ్లలోని కలవరాన్ని కనపడనీయకుండా విమలకేసి చూశాను నిర్లిప్తంగా. ఎందుకో తానారోజు ఇంతకుముందుకంటే చాలా అందంగా కనిపించింది. ముఖంలో వింతకాంతులు ఉట్టిపడుతూంటే, సంపంగి పువ్వులాంటి విమల ముక్కును అందుకోవడానికా అన్నట్లు పాపిటలోని వేలాడదీసిన పాపిటబొట్టు జోగాడుతూంటే, ఆకుపచ్చని పెళ్లి చీరలో చాలా అందంగా కనిపించింది. అప్పుడనుకున్నా—"విమల ఎంత అదృష్టవంతురాలు! ఎప్పుడూ తను నవ్వుతూ ఒకరిని నవ్విస్తూనే ఉంటుంది" అని. హృదయంలో ఎలాంటి కల్మషం లేకుండా అందరితోను కలిసిమెలిసి తిరుగుతూ మసల్కునే విమలను నలుగురు మెచ్చుకుంటూ ఉంటే విమల నా స్నేహితురాలైనందుకు గర్వపడేవాడి నొక్కొసారి, ఇంకా చెప్పాలంటే ప్రపంచంలోని విషాదాని కతీతురాలు విమల. ఈనాటి వరకు తన ముఖంలో నేను విషాద రేఖలు చూచి ఎరగను. కాని నిన్నటి రోజున వచ్చిన విమల జాబు చదువుతూంటే శరీరమంతా గగుర్పొడిచింది నాకు. "రఘూ! నీవే నన్ను ఓ గట్టుకి చేర్చగలవు, ఈ పరిస్థితులలో నీకంటే నాకు ఎక్కువగా సాయం చేసేవా రెవరూ లేరు. తక్షణం బయలుదేరి రాగలవు" అంటూ విమల వ్రాసిన జాబు చదువుతూంటే ఏమీ తోచక ఇలా బయలుదేరాను

రైలు ఔటర్ సిగ్నల్ వద్ద కూత వేయడంతో నా ఆలోచనా పరంపరల నాపేసి కూలీని కేకేశాను. రైలు ప్లాటుఫారం మీదికి రావడంతో దిగే వారి సందడి, ఎక్కేవారి రద్దీతో చిన్న కురుక్షేత్ర యుద్ధంలా తయారయింది ప్లాటుఫారం. మధ్య మధ్య కాఫీ, కిళ్లీలమ్మే వారి కేకలు మొదలైనవాటి కన్నిటికి అతీతుడి నన్నట్లు ఫస్టుక్లాసు కంపార్టుమెంటుకేసి నడిచాను. కూలీ సామాన్లన్నీ లోపల పెట్టి డబ్బు లివ్వగానే సంతృప్తిగా నవ్వుకుంటూ వెళ్లిపోయాడు. ఎదురుగా ఉండే బెర్త్ లో ఎవరో మద్రాసీలలా ఉన్నారు— మధ్య వయస్సులో ఉన్న జంట. ఏడుస్తున్న చంటివాడిని సముదాయించలేక పిల్లాడిని తల్లి కిచ్చేశా రాయన. తల్లి ఒళ్లోకి చేరగానే బోసినోరంతా తెరిచి నవ్వుతూ, సంతోషంతో తల్లి మెడలోని గొలుసు లాగడం మొదలెట్టాడు "ఇందుకే ఏడ్చానన్నట్లు."

విమల! ఇలాగే కొడుకు నెత్తుకోబోతున్నది కాబోలు ఇంకో నెలరోజుల్లో. ఎందుకో హృదయానికో సంతృప్తి. విమల సుఖంగా ఉంటే నా కెందుకో ఈ సంతృప్తి,



సంతోషం! ఎందుకో విమలకు మంచి జరిగితే సంతోషించకుండా ఉండలేను నేను. "తాను" మొదటి సారి ఫేలయి రెండోసారి మ్యాట్రిక్యులేషను పాసైనపుడు ఎంత సంతోషించిందో నా హృదయం! అప్పుడే మరిచిపోయినట్టుంది పాడుహృదయం. ఇలాగే అడిగింది విమల ఆ రోజు నవ్వుకుంటూ, "రఘూ! నేను పాసైతే నీవు పాసైనట్లు సంతోషపడుతున్నావే" అని.

"నీ సంతోషం నాది కాదంటావా, విమలా! ఈరోజు ఎంత శుభదినమో నీకు తెలియదు. నీ జీవితాన్ని నీవు ఎవరి సాయం లేకుండా వెళ్లదీసుకునేందుకు, నలుగురిలోను నీ కాళ్లమీద నీవు నిలవగలిగే సమర్థత కలిగిన రోజు. ఇలాంటి రోజున నేను సంతోషంగా ఉండకపోతే మరెవరుంటారని!"

"అయినా ఇందులో నా గొప్పతన మేముందని? నీవు లేకపోతే ఈ జన్మలో పాసయ్యేదాన్ని కాను" అంటూ దీర్ఘంగా నిట్టూర్చింది.

రైలు కూత వేయడంతో మస్తిష్కాన్ని ముసురుకున్న ఆలోచనల కొక్కసారిగా సడన్ బ్రేక్ పడింది. గార్డు పచ్చజండా చూపడంతో రైలు తన గమ్యస్థానానికేసి బయలుదేరింది. ప్లాటుఫారం పొడవునా తమ వాళ్లను పంపించడానికి వచ్చిన జనం ఊపుతున్న చేతులు, ఊపుతూ ఊపుతూ అలాగే ఆగిపోవడం గమనిస్తూ కూర్చున్నాను కిటికీదగ్గిర. ఎంతమంది తమ ఇష్టాలకు వ్యతిరేకంగా వెళ్ళుతున్నారో తమ గమ్యస్థానాలకు? కొత్త పెళ్లికూతురు అత్తారింటికి వెళుతున్నట్టు ట్రాన్స్ఫర్ అవడంతో తమవారి నందరినీ వదిలి వెళ్లే ఉద్యోగస్థులు, ఇతరుల నాదుకోవడానికి బయలుదేరిన నాలాటి వాళ్ళు—ఇంకా ఎన్నో రకాలు! ఏ ఒక్కరితో తనకు ప్రమేయం లేదన్నట్లు, కసిగా అరిచి పరుగు లంకించుకుంది రైలు. చెట్లు, గుట్టలు నా చుట్టూ తిరుగుతున్నాయా అనిపించింది. విమల నన్నిలాగే ఓ రోజు ప్రయాణం చేస్తున్నపుడు పసితనపు తెలిసీ తెలియనితనాన్ని మిళాయిస్తూ అడిగింది, "రఘూ! ఈ చెట్లూ గుట్టలూ మనచుట్టూ ఎందుకు తిరుగుతున్నాయి?" అంటూ.

"భూమి గుండ్రంగా ఉంది కదూ, విమల్! అందుకే మనం గుండ్రంగా ప్రయాణంచేస్తూ తిరుగుతూంటే మనచుట్టూ అవి తిరగవూ!" అని చెప్పుతూ ఉంటే అర్థంకాక విమల చూసిన అమాయకపు చూపుల నిప్పటికీ మరవలేను.

## మాడభూషి రంగాచార్యులు

విమల కెందుకో చిన్నప్పటినుంచి కూడా నేనంటే చాలా గురి. రఘుకు తెలిసినన్ని విషయాలు ఎవరికీ తెలియవన్నట్లు మాట్లాడేది అందరితోను. కాని ఇవన్నీ జ్ఞాపకాలుగానే మిగిలిపోయాయి. విమల పెళ్లయి అత్తారింటి కెళుతూ ఉంటే గృహిణిలో ఉండే నిండు తనాన్నంతా తన వెంబడే తీసుకెళ్లుతున్నదా అన్నట్లున్న ఆ నాటి విమల నవ్వులోని నిండుతనం ఎంత మంది స్త్రీలలో ఉంటుంది? "వేణు — విమల ఎంత చక్కని జంటా" అనిపించింది. విమల వేణుని ఎన్నుకోవడంలో ఏమీ అతిశయోక్తి లేదనిపించింది. వేణు అన్నింటిలో కూడా నా కంటే మెరుగేననిపించింది ఎందుకో ఆ రోజున.

"అదృష్టం వరించాలంటే పెట్టి పుట్టాలిరా!" అనే బామ్మ మాటలు మొదటిసారిగా నెమరు వేసుకున్నా నా రోజు. కాని ఈ నాటి విమల పరిస్థితి తలుచుకుంటే ఎక్కడలేని జాలి కలుగుతూంది. ఈ రోజు విమల పెళ్లి అయిన అయిదేళ్లకుగాను మొదటిసారిగా వెళ్లుతున్న నా పరిస్థితి ఏమీచేయలేని నిస్సహాయస్థితి. జాలి పడడంతప్ప ఏమీ చేయలేని దుర్భరస్థితి నాది.


* * *

పిల్లలంతా కేరింతాలు కొడుతూ పచ్చ గడ్డిపైన పిల్లిగంతులేస్తూ తెగ అల్లరి చేస్తున్నారు. కొంతమంది ఫౌంటెన్ దగ్గిర ఆడుకుంటున్నారు, ఎగిరిపడుతూన్న నీటితో. ఫౌంటెన్ చుట్టూ ఉన్న క్రోటన్సుతో దొబూచులాట ఆడుతున్నారు మరికొందరు. ఎక్కడ చూచినా ఆడా మగా జంట జంటలుగా ఉల్లాసంతో తిరుగుతున్నారు. కొన్ని కొత్త జంటలు ఎవరూ లేని మూలకివెళ్ళి కూర్చుని తమలోతాము మాట్లాడుకుంటూ నవ్వుకుంటున్నారు. కాని వాళ్లాగ ఎవరి కొరకో ఎదురు చూస్తూ కాలం గడుపుతున్న వాళ్ళు చాలా తక్కువగా ఉన్నారనిపించిం దక్కడ. అయిదున్నర వరకల్లా పబ్లిక్ గార్డెన్సుకు వస్తానన్న విమల ఇంకా రాకపోవడంతో చికాకేయ మొదలెట్టింది. కాని అక్కడినుంచిమాత్రం పోలేక, ఉండలేక పడుతున్న అవస్థ విమల కెలా తెలుస్తుంది? వాచీకేసి చూశా నోసారి. ఆరున్నర అయింది. సూర్యు డస్తమించడానికి సిద్ధంగా ఉన్నానన్నట్లు తన వెలుగును తగ్గించడంలో మునిగిపోయాడు. చలికాలం కావడంవల్ల ఆరున్నరకే చీకట్లు ముసురుకోసాగాయి మెల్లిగా. ఇంతవరకూ లాన్సు మీద ఆడుకునే పిల్లలు అందరూ ఒక్కరొక్కరే వెళ్లిపోతున్నారు. ఆనుకొని కూర్చొని ఉన్న మెర్క్యూరీ దీపస్తంభపు చాయలు ముఖంమీద పడసాగాయి. దీపం వెలుగు ఒక్కసారి పడడంతో ఫౌంటెన్ వెదజల్లుతున్న నీటి బిందువులు అనిర్వచనీయమైన కాంతిని పుంజుకుని మెరుస్తున్నాయి. నీటిలో ఉన్న రక రకాల చేపలు పైకివస్తూ, లోపలికి వెడుతూ విడిచిన గాలిబుడగలు మెర్క్యూరీలైట్ కాంతిలో వింతగా మెరుస్తున్నాయి. ఎవరితో ప్రమేయం లేనట్లు పార్కులోని పబ్లిక్ రేడియోలో ఏదో లలిత సంగీతం వినిపిస్తున్నది. ప్రపంచంలో ఎవరికి కష్టమున్నా, లేకున్నా తన పనిని మాత్రం తాను నిరాఘాటంగా నెరవేర్చుకు పోతున్నది ఎ. ఐ. ఆర్. రాను రాను విమల రావడంకు ఆత్రత ఎక్కువ కాసాగింది. ఇంతవరకు విమల వస్తానని చెప్పి రాకుండా ఎన్నడూ ఉండలేదు. ఏదో పెద్ద కారణమే ఉండిఉంటుంది. నా పక్కాగా వెళుతున్న ఓ కొత్త జంట కిలకిల నవ్వుతూ వెళ్లుతూంటే ఒళ్లు మండిపోయింది, విమల చేసిన ఆలస్యానికి.

కూర్చుని, కూర్చుని నడుము పీకేస్తూంటే కాస్త ఒరిగా నప్పుడే గడ్డిమీద, విమల తాలూకు ఆలోచనలను నెమరేస్తూ. దూరంగా ఎవరిదో పరిచయమున్న గొంతులా వినిపిస్తే తల పైకెత్తి చూచాను. విమల! ఎవరితోనో మాట్లాడుతూ రెండు చేతులు జోడిస్తూ "వస్తానక్కా, మన్నిక వెళ్లు" అంటూ నమస్కరిస్తున్నది.

విమలను చూడగానే ఒక్కసారి గావుకేక పెట్టా

"లకోటా" ప్రశ్నలు — లాంగ్టన్




అనిపించింది హృదయానికి. కాని నన్ను పిచ్చివాడికింద జమకడ్తారని మనసు హెచ్చరించడంతో ఊరుకోలేక ఊరుకుండిపోయాను. అయినా ఈ పిచ్చిలోకాని కేం తెలుసు నే నెంతగా ప్రేమిస్తున్నానో విమలను?

విమల రాను రాను దగ్గిరకావడంతో కళ్లు గట్టిగా మూసి పడుకున్నా. దూరంగా రోడ్డు మీద నడిచి వస్తున్న విమల కాలి చెప్పుల శబ్దం రాను రాను దగ్గిరయింది. కాస్సేపయాక ఆగిపోయిందా శబ్దం. ఎవరో వచ్చి నా పక్కన "ఉస్సూ" రంటూ కూర్చోవడం వినిపించింది.

"వరేగాని దొంగనిద్రపూని చేసిన ఆలస్యానికి క్షమించి ఇంటికెళదాం పద, రఘూ! ఇంట్లో అమ్మ వాళ్లు నా కొరకు ఎదురుచూస్తుంటారు!"

ఒళ్లు మండింది నాకు. చేసిన ఆలస్యానికి క్షమించి తన వెంబడి బాడీ గార్డులా ఇంటికి రావాలట. అలాగే కళ్లు మూసుకుని పడుకున్నా ఏమీ జవాబు చెప్పకుండా. విమల ఇంకేమీ మాట్లాడలేదు. మెల్లిగా మంచు కురవడం ప్రారంభమయింది. చల్లగాలికి తొడుక్కున్న టెరిలిన్ బట్టలు మరింత చల్లగా అనిపించాయి.

"ఎందుకు వచ్చావు! ఇంకేమైనా పనులు మిగిలి పోయుంటే అవీ చూసుకు మరీ వచ్చి ఉంటే బాగుండేది" అన్నాను ఎట్టకేలకు నిట్టూరుస్తూ.

"క్షమించు, రఘూ! ఎంత తొందరగా వద్దామను కున్నా ఈ రజని ఒహాలి, వెంటబడి ఆలస్యంచేసింది. సరిగ్గా వద్దామని బస్సు కొరకు వెయిట్ చేస్తుంటే దీని గుంపంతా సినిమా ప్రోగ్రాం వేసుకు వచ్చారేమో బస్స్టాండు దగ్గిర నుంచి నాకు పనుందని చెబితేకూడా వినిపించుకోకుండా లాక్కువెళ్లారు. ఇంకెప్పుడూ ఇలా నిన్ను కష్టపెట్టనులే, రఘూ! క్షమించవూ?" అంటున్న విమల గొంతు జీరపోయినట్లు వినిపించింది. దుఃఖం దాచుకోవడానికి శతథా ప్రయత్నిస్తూ వెల్లకిలా పడుకున్న నా షర్టు గుండీలు సవరిస్తున్న విమల

# ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక

# సౌమ్య దీపావళి కథల పోటీ

ప్రతిసంవత్సరంవలెనే ఈ సౌమ్య దీపావళి సందర్భం లోనూ ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక కథల పోటీ నిర్వహిస్తుంది.

కీలక దీపావళి కథల పోటీలో 4,000 రూపాయల బహుమతులు అందజేశాము. రచయితలకు, రచయిత్రులకు ఇతోధికమైన ప్రోత్సాహం కలిగించాలనే సంకల్పంతో ఈ సంవత్సరం దీపావళి కథల పోటీకి 4,500 రూపాయల బహుమతులు ఇవ్వడానికి నిశ్చయించాము.

రచయితలు రచయిత్రులు ఈ అవకాశం వినియోగించుకోవలెననీ, పాఠకులకు ఉత్తమమైన కథలు అందజేయాలనే మా కృషి విజయవంతంగా నెరవేరడానికి తోడ్పడాలనీ కోరుతున్నాము

మొదటి బహుమతి రు. 2250
రెండవ బహుమతి రు. 1750
మూడవ బహుమతి రు. 500

## దీపావళి కథల పోటీ నిబంధనలు :

1. ఇతివృత్తం ఆంధ్రుల జీవితానికి సంబంధించినదై ఉండాలి.
2. స్వీయ రచనలేకాని, అనువాదాలు పంపరాదు.
3. రచన అరఠావు 12×8 అంగుళాలు సైజులో 12 పేజీలకు మించరాదు.
4. సిరాతో కాగితానికి ఒక పక్కనే వ్రాయాలి.
5. బహుమతి పొందని కథలలో యోగ్యమైనవానిని ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో ప్రచురించే హక్కు మాకు ఉన్నది.
6. పోటీకి రచన పంపేటప్పుడు కవరు మీద 'దీపావళి కథల పోటీకి' అని స్పష్టంగా వ్రాయాలి.
7. పోటీకి పంపిన కథలను ఏ సందర్భంలోను తిప్పిపంపించడం జరగదు.
8. ప్రచురణకు ఏ కలం పేరో ఉపయోగించినా తమ అసలు పేరును విధిగా వ్రాయాలి.
9. రచనలను 'ఎడిటర్, ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక, ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు—2' కు పంపాలి.

బహుమతి పొందిన కథలను ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక దీపావళి ప్రత్యేక సంచికలో ప్రచురించగలము

సౌమ్య దీపావళి కథల పోటీకి రచనలు మాకు చేరవలసిన ఆఖరి తేది | 1969 ఆగస్టు 4


ముఖానికేసి చూశాను. నేననుకున్న దానికి పూర్తిగా వ్యతిరేకంగా ఉంది విమల ముఖం. ముఖమంతా చెమటోడి ఎండకు వాడిపోయింది. తల దువ్వుకుని ఎన్ని రోజులైందో అన్నట్లున్న ముంగురులు ముఖాన్ని కప్పేసి ఉన్నాయి. పరిస్థితిని అర్థంచేసుకోవడానికి కొంతో సమయం పట్టలేదు నాకు. విమల కన్నీటి బిందువుల్లో, బీచ్ లైట్ కాంతిలో వెలిగిపోతున్న నా ప్రతిబింబం నన్ను పరిహసిస్తున్నట్లనిపించింది.

అప్రయత్నంగా "ఏడుపెందుకు, విమలా! ఇంతకే ఏడుపా? అయినా నే నేమన్నానని? అనవసరంగా నన్ను మధ్యాహ్నం మూడు గంటల నుంచి కావలా ఉంచావుగదా గార్డెనులో అని. అంతేగాని నిన్ను ఏడిపించాలని కాదు. అద్దంలో చూసుకుందువు పద ఆ ముఖాన్ని. ఎంత అందంగా ఉందో చెప్పనా నిజంగా. తుమ్మెద గుంపుల్లా నీ ముంగురులు ముఖంమీద గాలికి కదులుతూఉంటే కందిపోయినట్లున్న నీ గులాబి చెక్కిళ్ళు ఎంత అందంగా ఉన్నాయో తెలుసా! మెరిసిపోతున్న నీ కన్నీటి బిందువులు ఇంకా అందంగా ఉన్నాయి సుమా!" అంటూ విమల ముఖంకేసి చూశా నోసారి. విమల కళ్ళు మూసుకుని మీదికి వంగి నా ముఖానికి తన ముఖాన్ని మరింత దగ్గరగా తెస్తూ "నిన్ను ఆనందపరిచే ఈ అందం కన్నా నాకింకేమీ అక్కర్లేదు, రఘూ!" అంటూన్న విమల ముఖాన్ని రెండు చేతుల్లోకి తీసుకుని నొసటిమీద ముద్దుపెట్టుకోవాలనుకున్నాను. తొందరపడ్డానని విమలకు కోపం వస్తుందని విరమించా నారోజుకు.

అకస్మాత్తుగా పైకిలేచి బట్టలు దులుపుకుంటూ, "విమల్! పద. అన్నపూర్ణలోకి వెళ్లి కాస్త ముఖం కడుక్కుని ఇంత కాఫీ తాగి వద్దాం. ఏ ఆలసటా తీరుతుంది. నా . . ."

కింద పరచుకుని కూర్చున్న నా కర్చీఫు మడత పెడుతూ "అవును, రఘూ! సరిగ్గా నేనూ అదే చేద్దామనుకుంటున్నా. పద! ఈ రోజుకు నీకు కోపం పోయింది కదా."

ఇద్దరం వచ్చి గడ్డిమీద నడుచుకుంటూ రోడ్డుమీదికి వచ్చాం. చేతుల్లో చేతులు వేసుకుని నడుస్తున్న మా ఇద్దరి వైపు ఎవరూ గమనించలేదనుకుంటూ "అన్నపూర్ణ" కేసి నడిచాం. నా అంతటి అదృష్టవంతుడెవరూ లేరనిపించేది ఆ రోజుల్లో. ప్రాణానికి ప్రాణమిచ్చే విమలలాటి స్త్రీ నా జీవిత నౌక చుక్కాని అయితే ఎంతో బాగుంటుందనిపించేది. ఎన్నో కలలు గన్నా నా రోజుల్లో. అన్నిటికన్నా ముఖ్యమైన ఆ రోజు...

• • •

మొదటి రోజు వేసుకున్న మా ప్లాను ప్రకారం సరిగ్గా ఒకటిన్నరకి నేను దీపక్ మహల్‌లో విమల కొరకు వెయిట్‌చేస్తూ నిలుచున్నాను. సినిమా టికెట్లు ఇంకా ఇస్తూనే ఉన్నారు. రకరకాల జంటలు వెళుతున్నాయి లోపలికి. వెళ్లే అందర్నీ, గేటులోపలికి ప్రవేశిస్తున్న ప్రతివారిని నిశితంగా అవలోకిస్తున్నాయి నా కళ్ళు. నిశితంగా పరిశీలిస్తున్న నా కళ్ళు మా క్లాస్‌మేట్ గిరిమీద పడ్డాయి. కొత్తగా పెళ్లి అయినట్లుంది వాడికి. వాడూ మిసెస్‌తో రు. 2—50 లోకి వెడుతున్నాడు. గొంతులో వచ్చి వెలక్కాయ

వడ్డట్టయింది. "వెధవ! మమ్మల్నిద్దర్నీ హాల్లో చూస్తే ఏం వెధవ ప్రశ్నలు వేస్తాడో ఏమో"నని భయపడ్డాను. అయినా ఇంతదూరం వచ్చాక సినిమాకి వెళ్ళవద్దంటే విమలకు కోపం రావడం నాకు నచ్చదు. ఎందుకైనా మంచిది విమలకి చెబుదా మనుకున్నా నీ సంగతి. కళ్ళు గేటుకేసి చూశాయి విమల రాకకోసం.

ఆకుపచ్చ చీర ప్రెజ్ కలర్ బ్లౌజులో విమల మామూలు కన్నా అందంగా కనిపించింది. దగ్గిరికి నడిచి వస్తున్న విమలను తదేకంగా చూడ్డం మొదలెట్టాను.

వస్తూనే "ఇక లోపలికి వెళదామా" అంది.

"వెళదాం కాని, విమలా, లోపల గిరి అనే మా స్నేహితుడు, వాడి మిసెస్ కాబోలు వచ్చారు. మన అదృష్టం కాలి వాడూ రు. 2—50 క్లాసుకే వెళ్ళాలా? సినిమా ఈ వేళకు మానేద్దామా మరి!"

"ఆఁ . . . రానీలెద్దూ. మాట్లాడితే ఆ సంగతి నేను చూసుకుంటాలే. హద్దుమీరి మాట్లాడితే నువ్వూరుకో. తరవాత సంగతి నాకు వదిలేయి" అంది ఏదో ఆలోచిస్తూ.

"సరే! నీ 'ఇష్టం'! అంటూ ఇద్దరం హాల్లోకి నడిచాము. న్యూస్ చూపెడుతున్నందువల్ల హాల్లో చీకటిగా ఉంది. ఇద్దరం ఒకరి కొకరం సాయం చేసు కుంటూ ఓ మూలకి వెళ్ళి కూర్చున్నాం. కూర్చున్నాక ముందరి సీట్లో కూర్చున్న గిరిగాడిని చూడగానే ముచ్చెమటలు పోశాయి, వచ్చి వచ్చి ఇక్కడే కూర్చోవాలా దేవుడా? అని.

"విమల్! ఈ వెధవ కూడా ఇక్కడే ముందు సీట్లో కూర్చుని ఉన్నాడే. ఇంకో సీటులోకి వెడదామా. పద!" అని ఇద్దరం వెళ్ళడానికి తయారౌతుంటే గిరి అనుకో కుండా వెనక్కి మళ్ళడం, "రఘూ!" అని గావుకేక పెట్టినంత పనిచేసి తన మిసెస్‌ను పరిచయం చేయడం, తన మిసెస్‌తో సహా వచ్చి మా ప్రక్కనే సెటిలాయించడం — అన్నీ రెండు మూడు నిమిషాల్లో జరిగిపోయాయి. భగవంతుడి మీద భారం వేసి నిశ్శబ్దంగా కూర్చున్నాను.

"ఒరే, రఘూ! ఇంతకూ నీకు పెళ్ళెప్పుడైందిరా! ఈ నిర్భాగ్యుడి కో కార్డుముక్కయినా వేసిన పాపాన పోలేదేమిరా, నాన్నా. అయినా విష్ యూ హేపీ మేరీడ్ లైఫ్" అంటూ తనకున్న పదహారు రకాల పళ్ళను బయట పెట్టేసి నవ్వుతూంటే పళ్ళన్నీ రెండు రకాలుగా మార్చేట్టుగా రాలగొట్టాలనిపించింది. ఏ ప్రశ్న వస్తుందో అని భయపడుతున్న నాకు ఆ ప్రశ్న రావ డంతో ఏమీ తెలియక, ఏం జవాబు చెప్పాలో తికమక పడుతూ విమల వైపు చూశాను. తన కళ్ళతోనే "భయ పడ నవసరంలేద"ని అభయమిస్తూ విమలే మొదలు పెట్టింది.

"చాలా బాగా అడిగారు, గిరిగారూ? ఈ ఊళ్ళోనే ఉంటూ ఎప్పుడైనా రావడానికి ప్రయత్నించారా మా ఇంటికి? ఏదో కనబడినంత మాత్రాన అభిమానం ఒలకబోస్తే సరిపోదు."

"అయామ్ సారీ, సిస్టర్. మేం ప్రస్తుతం ఇక్కడ లేము. రేపు పొద్దున్న వెళ్ళిపోతున్నాం కూడా. మరెప్పు డైనా వస్తే తప్పకుండా వస్తాం."

నేనూ, గిరి మధ్యన కూర్చున్నాం. ఇరువైపులా విమల, గిరిపెళ్ళాం కూర్చున్నారు. విమల అనుకున్నంత పనీ చేసింది. గిరి ఇంకేమీ మాట్లాడేది లేదన్నట్టు వాడి మిసెస్‌తో కబుర్లలోకి దిగాడు. విమలవైపు తిరిగి మళ్ళీ "థాంక్యూ, విమల్! మంచి జవాబిచ్చావ్ గాడిదకు. వెధవ బుద్ధి పోనిచ్చాడు గాడు" అన్నాను. అనుకోకుండా విమల చేయిని నా చేతిలోకి తీసుకుని నొక్కేస్తుంటే శరీరంలో ఏదో జలదరింపులాంటిది కలిగినట్లనిపించింది.

"విమలా! నీ వన్నట్టు మనం ఒకటిగా కాగలమా?"

"కాకపోతే ఇలాగే వీధులెంబడి పడి తిరుగుదామనా? బాగుంది వరస. రఘూ! సమయం రాగానే మా నాన్న గారికి చెబుదామనుకుంటున్నా. నీవూ మీ అమ్మ వాళ్ళతో చెప్పి చూడు. ఇలా తిరగడంవల్ల మన నడవడి మీద సదభిప్రాయాలు సడలిపోవచ్చు చాలామందికి. ఇంతటితో ఈ తిరుగుడులూ, కలుసుకోవడాలూ మానేస్తే నీకూ నాకూ మంచిదే. పెళ్ళికూతురినై నీ పక్కన కూర్చునే ఆ రోజుకొరకు వేయికళ్ళతో ఎదురుచూడగలను. పసుపుదారపు మంగళసూత్రము నా మెడలో నీవు వేసిన మూడు ముళ్ళు ఎంత పవిత్రంగా ఉండగలవో ఊహించు, రఘూ! కాని యౌవన కామో ద్రేకంలో మన మెలాంటి పరిస్థితులకైనా లొంగి పోయి తరవాత అనుభవించవలసిన పరిస్థితులకు, అవ మానాలకు పాలుకావడం నా కిష్టంలేదు. సంఘంలో నలుగురు నడిచే మార్గంలోనే మనమూ నడవవలసి ఉంటుంది. ఇదంతా వినడానికి కష్టంగానే ఉంటుంది, రఘూ! కాని దీని వెనక దాగివున్న సత్యాన్ని నీకు చెప్పవలసినంతదాన్ని కాను. కోపం రాదుకదూ!" అంటూ తన ముఖాన్ని నా ముఖంలోకి ఉంచి చెబుతూన్న విమలను గట్టిగా అదిమేశా నా బాహుబంధాల్లో. అనిర్వచనీయమైన ఆ తన్మయావస్థలో ఉన్న మా ఆలోచనలు పరిసరాలను బొత్తిగా మరిచిపోయాయి. న్యూస్ అయిపోవడంతో వెలిగిన లైట్ల కాంతులు నేత్ర పుటాలను చీల్చుకుని కళ్ళలో ప్రవేశించడంతో ఉలిక్కి పడి కళ్ళు తెరిచాను. గిరి, వాడి మిసెస్ మా వైపు చూసి నవ్వుకోవడం కనిపించింది.

సినిమా మొదలెట్టారు. మతాంతర వివాహాలవల్ల వచ్చే అవాంతరాలను చక్కగా చూపించారు. నవ యువకుల్లోని మారుతున్న దృక్పథ భావ పరంపరలు, ముఖ్యంగా మతాంతర వివాహ విషయంలో గల లోతు పాతులను బాగా చూపించడం జరిగింది. నష్టాలు తక్కువగానే ఉన్నాయనిపించింది నా కప్పుడు.

## 2

ప్రపంచం ఓ సత్రం లాంటిది. ఎంతో మంది వస్తూంటారు, వెళ్ళిపోతూంటారు. కాల ప్రవా హంలో కొట్టుకుపోయే గడ్డిపోచ లాంటిది మానవ జీవితం. నిరంతరం ఈ కాలచక్రం తిరుగుతూనే ఉంటుంది. ఋతుచక్రం క్రమంతప్పకుండా దాని విధి నెరవేరుస్తూనే ఉంటుంది. నా జీవితంలో క్రమంగా నాలుగు వసంతాలు కాలచక్రంలో కలిసిపోయాయి. తరుచూ విమలను కలిసేవాడిని. నేను స్కూల్ఫైనలు పాసై ఉద్యోగంలో చేరికూడా రెండు సంవత్సరాలైం దిప్పటికి. అదృష్టదేవత కనికరించడంతో కాస్ట అకౌంటెన్సీ పాసై ఉత్తర భారతానికి జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్‌గా ప్రమోషన్ మీద వెళ్ళాను

పండిత డి. గోపాలాచార్యులవారి
బాలప్రాశ
బిడ్డలకు
రుచికరమైన టానిక్కు
1898 నుండి ప్రసిద్ధిగాంచినది
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
100 జి. ఎన్. రోడ్ మద్రాసు 17

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సాతో
చికిత్సను పొందండి
-శస్త్రచికిత్స
అవసరములేదు!
DOL-327 TEL



ఆ సంవత్సరమే. విమల తన స్కూలు ఫైనలు ముగించి ఏడాదినుంచి ఇంట్లోనే ఉంటున్నది, ముందుకి చదవ డానికి వీలులేక.

"అన్నయ్యా! విన్నావ్రా! విమల పెళ్లిట. వచ్చే నెల 15 వ తేదీన" అంటూ వగరుస్తూ వచ్చింది నా దగ్గరికి భామ. భామ మా పిన్ని కూతురు. విమలకు క్లాస్‌మేటు కాకున్నా ఓ సంవత్సరమే జూనియర్. భామకు, నాకు మధ్య ఏలాటి దాపరికాలు ఉండేవికావు.

"పిచ్చిగాని లేవలేదుకదా నీకు!" అన్నాను నవ్వుతూ.

"కాదురా! నిజంగా. వెడ్డింగు కార్డు కూడా ఇచ్చి వెళ్లింది" అంటూ విమల ఇచ్చిన వెడ్డింగు కార్డు చూపించింది. అప్పుడుగాని నమ్మలేక నమ్మవలసి వచ్చింది భామ తెచ్చిన వార్త.

ఆ మరునటి రోజే నవ్వుకుంటూ విమల తన చెల్లెలిని వెంటబెట్టుకుని వచ్చింది నాకు ప్రత్యేకంగా వెడ్డింగు కార్డు ఇచ్చివెళ్లడానికి.

"విమలా! నీతో కొన్ని విషయాలు మాట్లాడాలి. కాస్సేపు కూర్చుంటావా" అన్నాను ప్రాధేయపూర్వకంగా.

"రఘూ! ఇది సమయం కాదనుకుంటాను. నీకు వచ్చిన అనుమానాలకు నా దగ్గర కొన్నిటికి మాత్రమే సమాధానాలున్నాయి. అన్ని సంగతులు పెళ్లి అయినాక మాట్లాడదాం. ఇప్పటికిమాత్రం నిర్బంధపెట్టకు, రఘూ! భగవంతుడు అన్నీ మన మంచికే చేస్తాడు. ఈ కాలచక్రంలో తిరిగి తిరిగి మనం చేరవలసిన గమ్యస్థానమే చేరగలంకాని దానికి వ్యతిరేకంగా పయనించ డానికి ప్రయత్నించడం వృథా ప్రయాస తప్ప మనకు మిగిలేదంటూ ఏదీ ఉండదు. నే నెన్నైనా తప్పులు చేస్తే క్షమించే ఔదార్యం నీకు ఉంది కనకనే ఆ ధీమాతోనే ఇన్ని రోజులు నీ కింత సన్నిహితురాలుగా ఉండగలిగాను. ఇప్పటికిమాత్రం నా కీ ఒక్క కానుక మాత్ర మనుగ్రహించు" అంటూ పాదధూళి తీసుకోడానికి వంగిన విమల కన్నీటి వేడి బిందువులు కాళ్లను ఒక్కటొక్కటిగా స్పృశిస్తూ ఉంటే నన్ను ఏమీ అడగలేని అశక్తుణ్ణి చేసింది ఆ రోజు.

తరవాత విమలా వేణూల వివాహం జరిగిపోయింది. ఏమంత సంపన్న కుటుంబం కాకున్నా వేణు మూర్తీభవించిన సంస్కారవంతుడులా కనిపించాడు. ఆ తరవాత నేను ఉత్తరదేశానికి వెళ్లిపోయాను. అయిదు సంవత్సరాల అనంతరం మొదటిసారిగా విమలను చూడడానికి వెళుతున్నాను.

"నీ సుఖాలలో నేను భాగస్వామిని కాలేకపోయినా కష్టాలలోనైనా కనీసం నన్ను జ్ఞాపకం చేసుకుంటావు గదూ, విమలా!" అంటూ ఆనాడు తీసుకున్న వీడ్కోలుకు ప్రతిగా వెళ్తున్నా నీరోజు. ఆనాటి విమల కళ్లలో మెదులుతూ ఉంటే రైలు సికింద్రాబాదు స్టేషన్ ప్లాటుఫారం మీదికి వచ్చి ఆగింది.

"అంతా భగవంతుని అనుగ్రహం" అంటూ గుడ్డిగా నమ్మేవారిని చూస్తే నాకు పరమ అసహ్యం. చేతులారా చేసుకొని ఆజన్మాంతం అనుభవించవలసిన పరిస్థితులను సృష్టించుకొని "అంతా భగవంతుని దయ" అని వేదాంతం ఒలకబోస్తుంటే వారిని చూసి జాలిపడాలో, కోపగించుకోవాలో తెలిసిరా దొక్కోసారి.

ఆ నాడు విమలే కనక వెనకా ముందూ ఆలోచించి ఉంటే ఈ నాడు తన కీ పరిస్థితి వచ్చేది కాదు. ఇప్పటికీ ఒక్కసారి ఆలోచిస్తే, విమల తన పెళ్లి విషయంలో ఇంతటి దృఢనిశ్చయానికి రావడానికి కారణం తెలిసి రాదు. "రఘూ! ప్రతి స్త్రీకి తన వివాహ విషయంలో స్వాతంత్ర్యం ఉండితీరాలి అని వాదించే నీవు నా కీ స్వాతంత్ర్యం ఇవ్వగలవనే ధైర్యముంది. ఇంతకంటే ఎక్కువగా నేనేమి చెప్పలేని పరిస్థితి నాది. ఒక్క విషయంమాత్రం నీవు మరవకూడదు. విమల ఎప్పుడూ నీదిగానే ఉంటుంది. శరీరాలు వేరైనా మన పెక్కుటిగా మసిలిన మన అనుబంధం ఏనాటికీ తెంచు కోవాలన్నా తెగనిది. నా మూలాన మరొక ప్రాణికి అన్యాయం జరుగుతూంటే నేను సహించలేను. నన్ను నీవు మరిచిపోగలవనే ధైర్యముంది. కాకున్నా మరిచి పోవాలి నీవు. నేను నిన్ను మరిచిపోయినా లేకున్నా అది నా స్వవిషయం" అన్న విమల మాటలు ఒక్కొక్కటే జ్ఞప్తికి రాసాగాయి.

ఆటోరిక్షా వేగంగా తారురోడ్డుమీద జారి పోతూ ఉంటే, విమల తాలూకు ఆలోచనల వల్ల తల కాస్త భారమైనట్లు తోచింది. ఎందుకో అదేపనిగా ఎడమ కన్ను అదురుతున్న దీరోజు ఉదయంనుంచి. రేపో మాపో విమల బాబు నెత్తుకోబోతున్నది కదా!

"రఘూ! నీవే నన్నీ గట్టుకి చేర్చగలవు. ఈ పరిస్థితులలో నీకంటే నాకు మరో దిక్కు లేదు. వస్తున్నావు గదూ!" అన్న విమల జాబు సారాంశంలోని ఒక్కొక్క మాట శూలంలా గ్రుచ్చుకొంటూ ఉంటే అకస్మాత్తుగా "విమల కేదన్నా అశుభం కలగలేదుకదా" అనే ఆలోచన రావడంతో హృదయం మెలికలు తిరిగి పోయింది. "విమలకు నెల పొద్దులు కదా! ప్రమాదంగా కాని లేదుగదా! లేకపోతే బాబు కేదైనా అపాయం మాత్రం జరిగిఉండదు కదా! కనిపెంచే కసిగందు దూరమైతే ఏ తల్లి భరించగల దా దుఃఖం. ఛ! ఏమిటీ తలాతోకా లేని ఆలోచనలు! విమల దగ్గరికి వెళ్లగానే తప్పకుండా బాబు నెత్తుకుని ఎదురువస్తుంది నాకు. కళ్లు మిటకరిస్తూ బోసినవ్వులు నవ్వే బాబును ముద్దాడుతూ "రఘూ! బాబు అచ్చు నా ... పోలికే గదూ! చూడు కాస్త!" అంటూ అందిస్తుంది. వేణుతో కరచాలనంచేస్తూ "విష్ యూ గుడ్ లక్" అంటూ కౌగలించుకుంటాను.

ఎందుకో నన్ను నేను ఎంత సమర్థించుకోవాలని చూసినా మనసు ఏదో కీడు శంకిస్తూనే ఉన్నది. "అతి ప్రేమ ఎప్పుడూ కీడునే శంకిస్తుందేమో!"

ఆటోరిక్షా గేటుముందు ఆగడంతో డబ్బు లిచ్చి సూటుకేసుతో ఇంట్లోకి అడుగుపెట్టాను.

"రఘుబాబూ!" అంటూ విమల చెల్లెలు ఆరాధ నన్ను వాటేసుకుని ఏడుస్తూంటే ఏమీ తెలియక గుడ్లు మిటకరించడం నా వంతైంది.

"అమా! ఏం జరిగింది చెప్పమ్మా? ఇలా ఏడిస్తే ఎలా, చెప్పు. నేను వచ్చినాక ఇక భయమెందుకు? అక్కయ్య కులాసా?" అని అన్నాను వచ్చే దుఃఖాన్ని దిగమింగుకుంటూ.

"రా, రఘూ! నీకోసమే అన్నట్లు అక్కయ్య ఒకటే కలవరిస్తున్నది నిన్నటినుంచి."

బూట్లు లేసెస్ విప్పుతున్నవాడినల్లా వదిలివేసి లోపలికి పరిగెత్తాను. కిటికీ దగ్గర వేసిన మంచం మీద విమల ఆరిపోయే దీపకళికలా పడి ఉంది. పాతాళలోకంలోకి గుంజుకుపోయిన కనులతో, తైల సంస్కారం లేక అటూ ఇటూ చెదిరిఉన్న జుట్టుతో మంచానికి అంటుకుపోయిన విమలను చూస్తే "ఎన్నో రోజులైంది విమలకి జబ్బుచేసి" అని అనిపిస్తుంది. విమలను చూడగానే నా నరనాడులూ కుంగిపోయాయి.

"ఆనాడు నాదిగా కాలేని విమలేనా" అనిపించింది. ఎంత ఆపుకుందామనుకున్నా కళ్లలో నీరు సుళ్ళు తిరగడం మొదలెట్టాయి. అవిసిపోయే హృదయాన్ని అరచేత్తో పట్టుకుని మంచం మీదికి వెళ్లి కూర్చున్నాను.

"విమలా! నేను . . . రఘును. ఇటు చూడు" అన్నాను రుద్ధకంఠంతో.

ఏ లోకంలో విహరిస్తున్నదో విమల మౌనం. పిలవ గానే పలకలేకపోయింది. మరో లోకంలో విహరిస్తున్న విమలకు నా పిలుపు వినిపించిందో లేదో అనే అనుమానంతో కాస్త ముందుకు వంగి మళ్ళీ పిలిచాను,




భీమారావు ఇన్స్యూరెన్స్ కంపెనీ ఏజెంటు జలగలాంటి వాడు. తెలివైనవాడు. ఎలాగయినా రామారావుచేత ఇన్స్యూర్ చేయించాలని తాపత్రయ పడుతున్నాడు. రామారావుకి చాలానే బోధించాడు.

ఆఖరి మాటలుగా ఇలా అన్నాడు భీమారావు: "నేనేదో భయపెట్టానని తొందరపడి ఒక నిర్ణయానికి రావద్దు మీరు. నిదానంగా ఆలోచించండి. ఈ రాత్రి సుఖంగా నిద్రపోండి. రేపు ఉదయం లేస్తే నాకు తెలియపరచండి."



''...ప్రాచీ కల్యాణ దిగంత భాగముల పుష్పించెన్...''

ఫోటో — కె. జి. నటేశన్ (తిరుచ్చి-14)

''విమల్!'' అని.

అదే క్షణంలో ఈ దుఃఖాన్ని నేను భరించలే నన్నట్లు కళ్ల తమలో ఇమిడి సుళ్లు తిరిగే బాష్ప కణాలను ఒక్కసారిగా వర్షించాయి పాలిపోయిన విమల మీద. అనుకోకుండా విమల శరీరంలో ఏదో చైతన్యం కలిగినట్లుంది. ముఖం చిట్లించి కళ్లు తెరవడానికి ప్రయత్నించింది ఎంతో ప్రయత్నంమీద. కళ్లు తెరిచి అందరినీ వెర్రిగా చూడడం మొదలుపెట్టింది. చుట్టూ నిలిచిన అందరినీ చూస్తూ చూపులను నామీద నిలిపింది తుదిసారిగా.

''రఘూ! వచ్చావా!'' అంది అస్పష్టంగా వినీ వినపడనట్లు. విమల ముఖంలో ఓ విధమైన సంతృప్తిని చూశా నాక్షణంలో.

''విమల్! ఎలా ఉంది? ఏమౌతున్నది, విమల్? చెప్పవూ?''

''ఏం లేదు, రఘూ! కులాసా? ఎప్పుడు వచ్చావు?'' కంఠంలో ఆత్రత ఉట్టిపడుతూంది. విమల పరిస్థితికి దుఃఖం ఆగడం లేదు.

''విమలా!'' అంటూ పసివాడినే అయిపోయా నా క్షణంలో.

''రఘూ! ఏడుస్తున్నావా? ఆడపిల్లలే ఏడవాలి. తెలియదూ అని అనేవాడివిగదూ! జ్ఞాపకంలేదా ఏమిటి? ఇంతటి సంతోష సమయంలో మనసారా తనివితీరా మాట్లాడుకుందాం, రఘూ! ఏడవవుకదూ?'' అంటూ ఆయాసపడుతూ తన చేతి మునివేళ్లతో నా కన్నీటిని తుడవడానికి ప్రయత్నిస్తున్న విమల చేతిని పట్టుకొని, ''విమల్! నన్ను మనసారా ఏడవనియ్యి. ఎంతటి స్వార్థుడిని నేను. ఇంతటి పరిస్థితి కలిగేదాకా ఒక్కసారి చూచిరావాలనే ధ్యాసకూడా రాలేదు నాకు ఇన్నిరోజుల నుంచి. నన్ను క్షమిస్తావు కదూ, విమల్!'' అన్నాను.

''రఘూ! నిన్ను క్షమించగలిగేంతటిదాన్ని కాలేను, రఘూ, కాలేను . . . కాలేను. . .'' అంటూ ఎండిపోయిన పెదవులను తడి చేసుకుంటున్నది విమల.

''మంచినీళ్లు కావాలా, విమల్?'' అన్నాను సైగ చేస్తూ.

ఔనన్నట్లు తల ఊపడంతో అనూ వెళ్లిపోయింది నీళ్లు తీసుకురావడానికి. అప్పుడుగానీ నేను పరిశీలించ లేదు నా పరిసరాలను—ఒక్క అనూతప్ప అందరూ వెళ్లిపోయారని. ఇప్పుడు గదిలో నేనూ, విమల మినహా ఎవరూ లేరు. ఓసారి చుట్టూ పరిశీలించి మాట్లాడడం మొదలెట్టింది. ''రఘూ! నన్ను క్షమించావు గదూ! ఆ రోజు! ఎంత పాపిష్టిదాన్ని, ఇటు నేనూ సుఖపడలేదు, అటు నిన్నూ సుఖపడనివ్వలేదు. నే నోమాట చెబుతాను వింటావు గదూ!'' అంటూ కళ్లనిండా నీరు నింపుకుని అడుగుతుంటే ఏమని చెప్పాలో నాకు తెలిసిరాలేదు. ''విమల కూడా ఏడవగలదు'' అనే ఊహ రావడంతో వేదాంతిలా నవ్వుకున్నాను నాలో నేను.

''చెప్పు, రఘూ, వింటావు గదూ?''

''నీ మాట ఎప్పుడైనా కాదన్నానా, విమల్!''

''నాకు తెలుసు, రఘూ! నీవు తప్ప నా మాట వినే వారు ఎవరూ లేరనే నిన్ను పిలిపించుకున్నాను. నా రఘు నన్నెపుడు కాదనలేడు'' అంటూ సంతోషంతో నా రెండు చేతులు తన చేతుల్లోకి తీసుకుంటూ మళ్లీ మాట్లాడ్డం మొదలెట్టింది. ''తప్పకుండా వింటావు గదూ! నా మీద ఒట్టు. నిన్నిలా ఒంటరిని చేశాననే అపకీర్తి నాకు రాకుండా చేస్తావుకదూ! చేతిలో చేయి వేసి చెప్పు, రఘూ, నేను చెప్పింది చేస్తానని'' అంటూ తన రెండు చేతులు ముందరికి చాచింది ఆయాసపడుతూ.

''సరే, విమల్. నీ కోరిక తీర్చడంకన్నా నాకు కావలసిందేమీలేదు'' అంటూ అప్రయత్నంగా నా రెండు చేతులు విమల చేతిలో ఉంచాను.

తృప్తిగా కళ్లు మూసుకుని చెప్పసాగింది.

''రఘూ! నీవు పెళ్లిచేసుకుని ఓ ఇంటివాడవు కావాలి. నీ భార్యతో వచ్చి నన్నాహ్వానించు నీ ఇంటికి. అప్పుడుగాని నాకు శాంతి కలగదు. తృప్తిగా ఈ జీవితం చాలిస్తా నీ సాన్నిధ్యంలోనే నీ కంతా అప్పజెప్పి.'' దగ్గుతెర రావడంతో కాసేపాగి తిరిగి మొదలెట్టింది.

''చూశావా, రఘూ, నేనెంత స్వార్థపరురాలినో! నిన్నీ కోరిక కోరడంలో కూడా నా స్వార్థం ఉంది. ఎందుకో తెలుసా?'' అంది ప్రశ్నార్థకంగా నా వైపు చూస్తూ.

లోపలినించి ఎవరో పసిపాప ఏడవడం మొదలు పెట్టింది. అప్పటికి గాని నాకు తోచలేదు కడుపులో ఉన్న విమల పాప సంగతేమైందని.

''వింటున్నావా, రఘూ! నా బాబు ఏడుస్తున్నాడు. ఎవరోదార్చగలరు వాడిని. కన్నతండ్రి కాలదన్ని వెళ్లి పోయాడు. హుఁ. కన్నతల్లిని కదిలిపోతున్నాను. వేణు తిరిగి వస్తాడనే నమ్మకం లేదు. నా బాబు దిక్కు లేని వాడు కాకూడదు, రఘూ! బాబుకు తల్లి లేని లోటు తీర్చగలిగేవాడవు నీ ఒక్కడివే, రఘూ! 'అమ్మా' అని పిల్చే నా బాబుకు అమ్మలేని లోటు నీవే తీర్చాలి, రఘూ! చేస్తావు కదూ! తల్లిలేని లోటు తీరుస్తావు కదూ!'' అంటూ రొప్పుతున్న విమల ముఖాన్ని ఏవో విషాదచ్ఛాయలు అలుముకోసాగినాయి. మధ్య మధ్య ఎక్కిళ్ళు కూడా ప్రారంభమైనవి. కళ్లు మూసుకుని మాట్లాడడం మొదలెట్టింది విమల. మెల్లిగా తనలో తాను నవ్వుతో ''బాబూ! రఘు చిన్నయ్య వచ్చాడు, నాన్నా! ఏడవద్దమ్మా. మా బాబువికదూ! అనూ చిన్నిని ఏడిపించవుకదూ!'' అంటూ పలవరిస్తూ కాసేపటికి విశ్రాంతిగా కళ్లు మూసుకుని పడుకుంది. ఎంతసేపు అలా విమల ముందు కూర్చున్నానో నాకే తెలియదు, అనూ వచ్చి ''బావా! అన్నానికి రమ్మంటూంది అమ్మ'' అని పిలిచేదాకా.

వద్దని సైగచేశాను కాబోలు అనూ వెళ్లిపోయింది. ఆ తరవాత ఎప్పుడు నిద్రపోయానో అలాగే విమల మంచంమీద నెత్తి నుంచి. తెల్లారేసరికి అందరూ ఏడుస్తూంటే కాబోలు లేచాను. విమల మంచానికేసి చూశాను. విమల లేదక్కడ. చావిట్లో పడుకోబెట్టారు. విమలకు బదులుగా ''బాబు'' బోసినవ్వుతో నవ్వుతూ పలకరిస్తున్నాడు, మధ్య మధ్య ''అమ్మ వెళ్లిపోయిం''దన్నట్లు ఏడుస్తూ. ★